దుస్తుల పంపిణీ

చింతకొమ్మదిన్నె : కడప నగర పరిధిలోని నగరపాలక సంస్థలో పని చేస్తున్న 50 మంది కార్మికులకు రసూల్ పల్లె మాజీ ఎంపీటీసీ, వైఎస్ఆర్‌సీపీ నాయకుడు పల్లా పెంచల్‌రెడ్డి శనివారం దుస్తులు పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులు శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



సరికొత్తగా సంక్రాంతి సంబరాలు



ఫ్లకార్డులతో జై జగన్ మామయ్య అంటున్న విద్యార్థులు

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో సంక్రాంతి సంబరాలు సరికొత్తగా నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలతో కూడిన ఫ్లకార్డులను విద్యార్థులు పట్టుకుని.. 'జై జగన్ మామయ్య' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముగ్గుల పోటీల సందర్భంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో సచివాలయ కన్వీనర్ దేవిరెడ్డి పరమేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామమల్లేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు.

వైఎస్సార్‌టీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

పులివెందుల : వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. శనివారం స్థానిక భాకరాపురంలో ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర నాయకులు వెంకటనాథరెడ్డి, జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పవన్, జగన్‌మోహన్‌రెడ్డి, ఓబుళరెడ్డి, సురేష్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సతీష్, గంగాధరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

పులివెందుల టౌన్ : పులివెందుల తాలుకా గౌడ సంఘ అధ్యక్షుడు శేషయ్య గౌడ్‌ను వైఎస్సార్‌సీపీ తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో శేషయ్య గౌడ్‌కు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ మధురెడ్డి.. శేషయ్య గౌడ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, గౌడ్ సంఘ జిల్లా అధ్యక్షుడు రవిశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ముద్దనూరు : కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న హరిత అనే మహిళకు డాక్టర్ చింతా ప్రదీప్‌కుమార్‌రెడ్డి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ముద్దనూరు మండలం రాజులగురువాయిపల్లె గ్రామానికి చెందిన యస్ఆర్ఐ, వైఎస్సార్‌సీపీ యస్ఆర్ఐ విభాగానికి చెందిన డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి.. జమ్మలమడుగు పట్టణంలో నివసిస్తున్న హరితకు అందజేశారు.

ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం

సింహాద్రిపురం : సింహాద్రిపురంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చొరవతో ఏర్పాటు చేసిన ఆర్టీసీ కార్గో సేవలు, రిజర్వేషన్ కౌంటర్లను మార్కెట్ యార్డు చైర్మన్ వి.రామ్మోహన్ రెడ్డి ఆర్టీసీ డీఎం ఉమామహేశ్వరరెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింహాద్రిపురంలో పార్సిల్ సర్వీస్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని.. ఈ విషయాన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి ఇక్కడ కార్గో సర్వీస్‌తోపాటు ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లను మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు రాజశేఖర రెడ్డి, గోపాల్‌రెడ్డి, జీఎం రావు, నిర్వాహకులు ప్రసాద్ పాల్గొన్నారు.